క్లుప్తంగా

చంద్రబాబు ఫ్లాప్ షో



సభకు అంతంత మాత్రంగా హాజరైన ప్రజలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రతిపక్ష నేత, టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నగరంలో చేపట్టిన ప్రజాగళం సభ అట్టర్‌ఫ్లాప్ అయింది. స్థానిక 12 పంపుల సెంటర్‌లోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఈ సభకు ఏ రోడ్డులోనూ రెండు వందలకు మించి జనం కనపించలేదు. షెడ్యూల్ ప్రకారం 11.50 గంటలకు రావాల్సిన చంద్రబాబు సుమారు 2 గంటలు ఆలస్యంగా వచ్చారు. ప్రారంభించిన అరగంటకే తన ప్రసంగాన్ని ముగించారు. ఇందులో సీఎం జగన్‌ను విమర్శించేందుకే ఎక్కువ సమయం కేటాయించారు. కొందరు చంద్రబాబు రాకుండానే వెళ్లిపోగా, మరికొందరు చంద్రబాబు సభాస్థలికి వచ్చి వేదిక ఎక్కగానే వెళ్లిపోవడం కనిపించింది. మరికొంత సేపు ఉండండని వారిని టీడీపీ నాయకులు బతిమిలాడినా పట్టించుకోలేదు. కొందరు మహిళలు మీరిచ్చే రూ.150కి ఇంత సేపు నిలబడడమే ఎక్కువని చెప్పడంతో మిన్నకుండిపోవడం నాయకులు వంతైంది. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నానికి నేర చరిత్ర లేకపోవడం, నగరాన్ని విశేషంగా అభివృద్ధి చేయడం, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ రాజకీయాలకు కొత్త ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రత్యర్థి పార్టీ నాయకుల ఊసే లేకుండా తన ప్రసంగాన్ని ముగించారు. దీంతో నానికి, కారుమూరి సునీల్‌కు చంద్రబాబే స్వయంగా క్లీన్‌చిట్ ఇచ్చినట్లుగా స్థానికులు చర్చించుకున్నారు.

శ్రీవారికి సింహ వాహన సేవ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ఆర్‌ఆర్‌పేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి 35వ వార్షిక వైశాఖ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి (మూలవరులు) ధృవమూర్తికి విశేష తిరుమంజన సేవ చేశారు. ఉదయం 8 గంటలకు ప్రధాన కుంభస్థాపన, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠాపన, 9 గంటలకు గరుడ ధ్వజారోహణ, దేవతాహ్వానం, గరుడ ప్రసాద వితరణ, 10 గంటలకు మూలమంత్ర హవనాలు, మంగళాశాసనాలు పలికి తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి సింహ వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. సింహవాహనంపై స్వామి వారి ఊరేగింపు నగర వీధుల్లో నిర్వహించగా, భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం 7 గంటలకు సాయమౌపాసన చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసిరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



ఏలూరు టౌన్: 47వ డివిజన్‌లో ఏఎంసీ చైర్మన్ చిరంజీవులు, జాన్‌ల ప్రచారం



ఏలూరు టౌన్: 18వ డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కేదారేశ్వరి



ఏలూరు టౌన్: వన్‌టౌన్‌లో ప్రచార సభకు హాజరైన మహిళలు, అభిమానులు

వైఎస్సార్ సీపీకి ప్రజలు బ్రహ్మరథం

నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన ఏలూరు వన్‌టౌన్ వెన్నవల్లివారి పేటలోని దివంగత వైఎస్సార్ విగ్రహం వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షుడు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు బొద్దాని అఖిల ప్రియ, వీర్లపు డింపుల్ జోబ్, ఇమ్మానియేల్ జయకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజలతో ఆయన మమేకం అవుతూ అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాల పోరాటం చేస్తుంటే.. చంద్రబాబు పెత్తందార్లవైపు నిలబడి పేదలకు మంచి జరగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. వలంటీర్ వ్యవస్థపై నీచ రాజకీయాలు చేసిన చంద్రబాబు కూటమి నేడు వలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. పవన్ కల్యాణ్ ఏలూరు సభలో వలంటీర్ల మనోభావాలు దెబ్బతీసేలా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు.

చంద్రబాబువి నీచ రాజయకీయాలు

ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నీచరాజకీయాలు పెచ్చుమీరాయని, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, రైతన్నలకు అందాల్సిన డబ్బులు అందకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేసి నిలిపివేశారని ఆరోపించారు. చంద్రబాబు నేడు పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తానని మాయ మాటలు చెబుతున్నారని, 2014లో ఏవిధంగా మోసం చేశారో గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఏలూరు ఎమ్మెల్యేగా ఆళ్ల నాని, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఏలూరు డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎంఆర్ పెదబాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు, పార్టీ అభిమానులు ఉన్నారు.

ఏలూరులో ప్రచార హోరు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. ఏలూరు 47వ డివిజన్‌లోని రాణీనగర్‌లో ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్‌గురునాథ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆళ్ల నాని, కారుమూరి సునీల్‌కుమార్ విజయానికి అండగా నిలవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుతోనే సామాన్య వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు కూటమితో ప్రజలకు తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రచారంలో నాయకులు అట్టాడ రామకృష్ణ, కొండపల్లి పరమేశ్వరరావు, ఉత్తరాల శ్రీను, నాగమణి, కృష్ణ, ఉమ, నలిశెట్టి ఈశ్వర్, గద్ద భాస్కరరావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

- 44వ డివిజన్‌లో ఏఎంసీ డైరెక్టర్ మేతర సురేష్, కార్పొరేటర్ పొలిమేర దాసు ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఏలూరు నగరంలో అభివృద్ధి, సంక్షేమ కావాలంటే మరోసారి ఎమ్మెల్యేగా ఆళ్ల నానిని గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు కూటమి ఇచ్చే మోసపు హామీలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.
- వన్‌టౌన్ ప్రాంతంలో వైఎస్సార్ సీపీ నాయకులు కరీం ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు వేసే విధానాన్ని ప్రజలకు వివరించారు. అవ్వాతాతల వద్దకు వెళుతూ పోలింగ్ మెషీన్‌తో ఫ్యాన్ గుర్తును చూపిస్తూ ఓటు ఏవిధంగా వేయాలో అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు చేసిన సంక్షేమాన్ని మర్చిపోవద్దని కోరారు.
- 18వ డివిజన్‌లో కార్పొరేటర్ ఇనపనూరి కేదారేశ్వరి ఆధ్వర్యంలో డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రతి పేదవానికీ మేలు జరిగిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరోసారి సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసేలా మేనిఫెస్టో రూపొందించారని వివరించారు. ఎమ్మెల్యేగా ఆళ్ల నాని, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు.



ఏలూరు టౌన్: వన్‌టౌన్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నాని

వైసీపీని గెలిపించుకోవడం ప్రతి పేద కుటుంబం బాధ్యత

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఎటువంటి సిఫార్సుల అవసరసం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి పేద కుటుంబంపైనా ఉందని ఆ పార్టీ 23వ డివిజన్ కార్యదర్శి కుప్పాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆళ్ల నాని, కారుమూరి సునీల్ కుమార్‌ల విజయం కోరుతూ కార్పొరేటర్ కలవకొల్లు సాంబ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 23వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి కుటుంబాన్నీ కలిసి ముఖ్యమంత్రి జగన్ పేదల పక్షపాతిగా పేదలకు ఎటువంటి కష్టం లేకుండా ఆర్థిక సాయం బ్యాంకు అక్కౌంట్‌లోకి వేస్తున్నారని, రేషన్ బియ్యం, పింఛన్లను ఇంటి వద్దకే తీసుకొచ్చి అందించే ఏర్పాటు చేశారని వివరించారు. ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిలో ఆళ్ల నాని వెచ్చించిన నిధులు గతంలో ఎవ్వరూ వెచ్చించలేదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు గండికోట రంగారావు, కుప్పాల రాంబాబు, ఆర్ కోటి, ఎ.శంకర్, కె.దుర్గారావు, ఆర్ వంశీ, ఎస్ దినేష్ పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగన్ సీఎం కావాలి

ఏలూరు (టూటౌన్): బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌కే పట్టం కట్టాలని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు పిలుపు నిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌కు సంపూర్ణ మద్దతు తెలపుతూ గత ఐదేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన కరపత్రం దళిత సేన ముద్రించింది. ఈ కరపత్రాన్ని స్థానిక దళిత సేన కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు కొనసాగాలంటే జగనే సీఎంగా రావాలన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దళితసేన కార్యకర్త, నాయకుడు సమష్టి కృషితో సీఎం వైఎస్ జగన్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌ను తిరిగి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ, రాష్ట్ర కార్యదర్శి గుంటూరు నవీన్ కుమార్, ఏలూరు అధ్యక్షులు కనుమూరి వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలు సువార్త తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు టౌన్: అవ్వకు పోలింగ్‌పై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త కరీం



ఏలూరు టౌన్: 44వ డివిజన్‌లో ఏఎంసీ డైరెక్టర్ సురేష్, కార్పొరేటర్ దాసుల ప్రచారం



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బ్యాలెట్ నమూనాను చూపుతూ ప్రచారం చేస్తున్న నాయకులు



ఏలూరు (టూటౌన్): దళిత సేన ముద్రించిన కరపత్రం విడుదల చేసిన గొల్ల బాబూరావు

సీనియర్లను తొక్కేస్తున్న చంటి!

- జెండాలు కాల్చేసిన వారికి, రౌడీ షీటర్లకే ప్రాధాన్యతా?
- టీడీపీ నేతల ఆగ్రహం
- ఆందోళనలో అభిమానులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): టీడీపీ జెండాను తగలబెట్టిన నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ.. తమను పట్టించుకోవడంలేదని టీడీపీ ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి చంటిపై ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ చంటికి సీనియర్ నాయకులకు మధ్య దూరం పెరుగుతోంది. చివరిలోనైనా చంటిలో మార్పు వస్తుందని ఎదురు చూసిన సీనియర్లకు చంటి వ్యవహార సరళి జీర్ణం కావడంలేదు. గతంలో టీడీపీలో ఉంటూ ఏలూరు మున్సిపల్ చైర్మన్‌గా తన భార్యకు పదవి తెచ్చుకున్న ఎంఆర్‌డీ బలరాం, అనంతరం పార్టీని వీడి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ సమయంలో పార్టీ జండాను తగులబెట్టడం టీడీపీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. వైఎస్సార్ సీపీలో కీలకమైన ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవిని తన భార్యకు దక్కేలా చేసుకుని, ఆనక ఆ పార్టీని కూడా వీడిన బలరాం వంటి ఊసరవెల్లి నాయకుడిని టీడీపీలోకి తీసుకోవడమేమిటని ప్రశ్నిస్తున్నారు. టీడీపీలో కార్పొరేటర్ పదవి వెలగబెట్టి అనంతరం వైఎస్సార్ సీపీలోకి వెళ్లి అక్కడా కార్పొరేటర్ పదవి దక్కించుకుని, ఇప్పుడు మళ్లీ టీడీపీలోకి వచ్చిన భీమవరపు సురేష్, ఏలూరు రూరల్ ప్రాంతంలో వైఎస్సార్ సీపీలో సముచిత ప్రాధాన్యత కల్పించినా పార్టీని వీడి టీడీపీలోకి వచ్చిన కంచన రామకృష్ణ ఇలా టీడీపీకి వెన్ను పోటు పొడిచిన లేదా ప్రస్తుతమున్న పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకులనే చంటి చేరదీస్తూ, పార్టీని అధోగతి పట్టిస్తున్నారని సీనియర్లు వాపోతున్నారు.

పట్టించుకోని అధిష్టానం

ఆ మధ్య టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో ఏలూరు ఎమ్మెల్యే సీటును దివంగత మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి భార్య రేణుకకు ఇవ్వాలని ఏలూరుకు చెందిన, పార్టీలో రాష్ట్ర స్థాయి పదవులున్న పలువురు సీనియర్ల అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెట్టడాన్ని సీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. రేణుక పేరును ప్రతిపాదించిన సదరు సీనియర్ నాయకులను చంటి తన అనుచర వర్గంలోని రౌడీ షీటర్ల ద్వారా బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తమకే ఇలాంటి దుస్థితి తీసుకువస్తే.. చంటి అధికారంలోకి వస్తే తమకు ఏమి న్యాయం చేస్తారనే అనుమానంతో సీనియర్ నాయకుల అభిమానులు, క్యాడర్ పార్టీని వీడుతున్నారనే చర్చ మొదలైంది. చంటి వ్యవహారంతో పార్టీకి పెద్ద డ్యామేజీయే జరగబోతోందని, వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చి వలస నాయకులను అందలం ఎక్కిస్తే తమ అనుచర గణం పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే నిలువరించడం తమకు అసాధ్యంగా మారుతుందని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లకు డబ్బులు పంచే విషయంలోనూ చంటి సీనియర్లను విస్మరించి రౌడీ షీటర్లు, పేకాట క్లబ్బులు నిర్వహించే వారికి, హత్యానేరాల్లో ముద్దాయిలుగా జైలుకు వెళ్లి వచ్చిన వారినే పురమాయిస్తూ తన పతనాన్ని తానే కొనితెచ్చుకుంటున్నాడని వ్యాఖ్యానిస్తున్నారు.

చెక్‌పోస్ట్ వద్ద పక్కాగా తనిఖీలు

బుట్టాయగూడెం: అంతరరాష్ట్ర చెక్‌పోస్ట్‌ల వద్ద మరింత పగడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు టి.జోర్డాన్ బూటియా అన్నారు. జీలుగుమిల్లి సమీపంలో ఇన్‌టిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	94
వంకాయలు (కాంతులు)	38	చామదుంపలు	54
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	04-06
బెండకాయలు	34	కంద	72
పచ్చిమిర్చి	64	బీట్‌రూట్	36
కాకర కాయలు	32-36	కీరా దోస	36
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	160
బీరకాయలు (పందిరి)	46	అల్లం	160
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	25
క్యారెట్	24-30	పాలకూర	12
దొండకాయలు	30	చుక్కకూర	12
బంగాళదుంపలు	34	తోటకూర	10
ఉల్లిపాయలు	28	గోంగూర	07
గోరుచిక్కుడు	48	పుదీనా	05
దోసకాయలు	24	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.00	31
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	42
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	20.15	4802	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	36
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	14
ఏలూరు -తిరుపతి	16.00	4830	29

ఓటు వినియోగంపై ప్రచారం



ఓటు హక్కుపై కరపత్రం చూపుతున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డీబీఆర్‌సీ ఏలూరు నగర కోఆర్డినేటర్ బలే సురేష్ పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల గుమస్తా సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఓటు హక్కు వినియోగంపై దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సురేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నిస్వార్థంగా పని చేసే నాయకుల్ని ఎన్నుకుని దేశ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మానవత సంస్థ అధ్యక్షుడు మేతర అజయ్ బాబు, న్యాయవాదుల గుమస్తా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల రాము, ఎస్‌పీ వెంకటేశ్వర్లు, ఎస్ నరసింహులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అక్షయ తృతీయ పూజలు



దొండపాడు శ్రీ నం దత్తనాథ క్షేత్రంలో లక్ష్మీ కుబేర వ్రతంలో పాల్గొన్న భక్తులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వైశాఖ శుద్ధ తదియ పర్వదినం సందర్భంగా నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం అక్షయ తృతీయ విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక పాతబస్టాండు సెంటర్‌లోని శ్రీ పాండురంగ స్వామి దేవస్థానంలో ఉదయం రుక్మాబాయి సమేత శ్రీ పాండురంగ స్వామి వారికి విశేష చందన అలంకరణ, అనంతరం సుదర్శన హోమం, నారాయణ హోమం నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, లక్ష్మీదేవి పూజలు చేశారు. ఆలయ అర్చకులు దండిభొట్ల కనకసుందర శర్మ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి సీహెచ్ చిననాగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. సత్రంపాడు శ్రీ సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉదయం 6.30 గంటలకు శ్రీచక్రాభిషేకం, లక్ష్మీ సహస్ర నామ కుంకుమార్చన, 8 గంటలకు లక్ష్మీ కుబేర హోమం, 10.30 గంటలకు రాహుకాల కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాదవితరణ చేశారు. ఆలయ అర్చకులు ఊటుకూరి సాయి శర్మ ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ కమిటీ ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. దొండపాడు శ్రీనం దత్తనాథ క్షేత్రంలో ఉదయం 10 గంటలకు భక్తులచే సామూహిక లక్ష్మీ కుబేర వ్రతం నిర్వహించారు. క్షేత్రం అర్చకులు ఘంటసాల రామకృష్ణ విశేష పూజలు చేశారు.